

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

గురువారం 22 మే 2025 - పేజీలు 8


# గుంటూరులో భారీ వర్షం

- గుంటూరులో పలుచోట్ల రోడ్లు జలమయం
- మురుగు కాలువలో అప్పుడే నిలిచిన నీరు
- కార్పొరేషన్ సిబ్బందిని ప్రశ్నిస్తున్న జనం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గత రెండు రోజుల నుంచి వాతావరణంలో విపరీతమైన మార్పులు వచ్చాయి. ఒక్కసారిగా ఎండ తీవ్రత తగ్గిపోయింది. దీంతో రెండు రోజుల నుంచి గుంటూరు జిల్లాలో భారీ వర్షం కురుస్తోంది. మంగళవారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. బుధవారం తెల్లవారుజాము నుంచి అడపాదడపా వర్షం పడుతోంది. దీంతో గుంటూరులో పలు రోడ్లు జలమయం అయ్యాయి. పల్లంగా ఉన్నచోట్ల రోడ్లపై వర్షపు నీరు నిలిచింది. గుంటూరులో బ్రాడీపేట, అరండల్ పేట, లక్ష్మీపురం, నెహ్రూ నగర్, మంగళ దాస్ నగర్ , కొత్తపేట, పాత గుంటూరు, బస్టాండ్ సెంటర్, అయితే ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. గుంటూరులో డొంక రోడ్డు లోని మూడు వంతెనల కింద కూడా వర్షపు నీరు చేరింది. పాత గుంటూరు పరిధిలోని యాదవ బజార్, సంగడిగుంట, మసీద్ సెంటర్ పరిధిలో కూడా సైడు కాలువలో వర్షపు నీరు చేరి ఇబ్బందిగా మారింది. ఈ ప్రాంతాల్లో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ పర్యటించి పారిశుధ్యం పై శ్రద్ధ తీసుకోవాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. కొన్నిచోట్ల శానిటరీ ఇన్స్పెక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక హాస్పిటల్స్. ఎక్కువగా ఉన్న కొత్తపేటలో మిగతా 3వ పేజీలో




## యోగాపై ప్రజల్లో అవగాహన కల్పించండి

- ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవ్ తేజ వెల్లడి
- ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో యోగా ఓరియంటేషన్ ప్రారంభం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జూన్ 21వ తేదీ వరకు నెల రోజుల పాటు యోగా మాసంగా పాటిస్తూ యోగా సాధనపై జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ తెలిపారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి యోగ ఓరియంటేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ ఎ.భార్గవ్ తేజ, శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ , రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ , నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, డిప్యూటీ మిగతా 3వ పేజీలో

చర్చలు సఫలం

# బదిలీలకు మార్గం సుగమం

ప్రభుత్వం ఉపాధ్యాయులతో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఉపాధ్యాయుల సర్దుబాటు, బదిలీల అంశంపై విద్యాశాఖ అధికారులతో ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదికతో రాష్ట్ర విద్యాశాఖ అధికారులు చర్చలు ఈ చర్చలు విజయవంతం కావడంతో చర్చలు సఫలమయ్యాయి. దీంతో ఉపాధ్యాయులు తలపెట్టిన విద్యాశాఖ కార్యాలయాల ముట్టడిని కూడా రద్దు చేసుకున్నాయి. ఉపాధ్యాయ సంఘాలు లేవనెత్తిన పలు డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా అంగీకరించింది. దీంతో బదిలీలకు సంబంధించి బదిలీల షెడ్యూల్ విడుదల అయింది. గత మూడు రోజుల క్రితం 9 ఉపాధ్యాయ సంఘాలతో విద్యాశాఖ అధికారులు చర్చించింది. ఈ చర్చలు విఫలం కావడంతో విద్యాశాఖ అధికారులు మరో దఫా రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి ఉపాధ్యాయ సంఘాలతో తిరిగి సమావేశమై పలు అంశాలపై మాట్లాడారు..

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



**ఉపాధ్యాయుల డిమాండ్లు అంగీకరించిన విద్యాశాఖ**
**బదిలీ షెడ్యూల్ విడుదల, ఉత్తర్వులు జారీ**

ఎస్జీటీలకు మాన్యువల్ పద్ధతిలో బదిలీలు నిర్వహిస్తారు. ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయ, విద్యార్థుల నిష్పత్తిని 1:49గా మార్చారు. 49 మంది విద్యార్థులు దాటిన తర్వాత రెండో సెక్షన్ ఏర్పాటు చేస్తారు. ఫౌండేషన్ పాఠశాలల్లో విద్యార్థుల మిగతా 3వ పేజీలో



రాష్ట్రంలో దాడులకు గురైన మహిళలకు

# భరోసా, భద్రత కల్పిస్తాం

- ఇదే మహిళా కమిషన్ ప్రధాన ఎజెండా
- జేఎంజె శక్తి సదన్, గుంటూరు మహిళా ప్రాంగణ సందర్శన
- శక్తి సదల్లో వసతులపై చైర్పర్సన్ ఆరా
- మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ వెల్లడి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్రంలో దాడులకు, అన్యాయానికి గురైన మహిళలకు భరోసా , భద్రత కల్పించి వారికి న్యాయం చేయటమే రాష్ట్ర మహిళా కమిషన్ ప్రదాన ఏజెండా అని, దానిలో భాగంగా దాడులకు గురైన బాధితులకు వసతి కల్పిస్తున్న శక్తి సదన్ లు పరిశీలిస్తున్నామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ తెలిపారు. బుధవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ నంబూరులోనీ జెఎంజె శక్తి సదన్‌ను, గుంటూరు మహిళా ప్రాంగణంలోని శక్తి సదన్, ఒన్ స్టాప్ సెంటరును సందర్శించారు. శక్తి సదన్‌లో మిగతా 3వ పేజీలో

# శానిటేషన్‌పై అశ్రద్ధ వహిస్తే సహించం

- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- యాదవ బజార్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహణ
- స్థానికుల నుంచి ఫిర్యాదులు రావడంతో శానిటరీ ఇన్ స్పెక్టర్, శానిటేషన్ సెక్రటరీలను సస్పెండ్ చేయాలని ఆదేశం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రతినిత్యం కృషి చేస్తున్నామని ఈ విషయంలో చిన్న చిన్న పొరపాట్లు జరిగినా సహించబోమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అధికారులను హెచ్చరించారు. గుంటూరులోని తొమ్మిదో వార్డు యాదవ బజార్లో బుధవారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ స్థానిక ప్రజలతో మాట్లాడారు. ప్రతి రోజూ తడి చెత్త, పొడి చెత్త వేరు చేస్తున్నారా ? ఉదయాన్నే వీధులను శుభ్రం చేస్తున్నారా ? ఇంటి నుంచి చెత్త సేకరణ సక్రమంగా జరుగుతుందా? వంటి ప్రశ్నలు ఎమ్మెల్యే నసీర్ అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ పై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేయడంతో అధికారుల తీరుపై ఎమ్మెల్యే మండిపడ్డారు. ఈ ప్రాంతంలోని శానిటేషన్ సూపర్ వైజర్, వార్డు శానిటేషన్ సెక్రటరీలను వెంటనే సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి పనులు చేపడుతున్నారని, ఈ క్రమంలో అధికారులు అలసత్వం వహించి గొప్ప ఆశయానికి తూట్లు పొడిస్తే సహించబోమని ఆయన స్పష్టం చేశారు. నిత్యం వార్డుల్లో పర్యటిస్తూ శానిటేషన్ ఇతర సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకుంటున్నామని, ఏ సమస్య వచ్చినా నేరుగా తనను సంప్రదించ వచ్చిని సూచించారు. ఇప్పటికైనా అధికారులు విధుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ యల్లావుల అశోక్, మీరావలి సాయి, బాజీ, కందుకూరి వెంకట్, కుర్రాకుల ప్రభాకర్, రియాజ్, కోట పిచ్చిరెడ్డి, మహంకాళి నరసింహారావు, జానీ, కనకారావు, వంగిన ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ దిమ్మె పగులకొట్టడం పిరికిపంద చర్య



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు నియోజకవర్గం, వట్టిచెరుకూరు మండలం, పల్లపాడు గ్రామంలో మంగళ వారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు జనసేన పార్టీ దిమ్మెను పగలగొట్టడం జరిగింది. పల్లపాడు గ్రామ నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు గ్రామంలో ఘటనా స్థలాన్ని పరిశీలించి, జరిగిన చర్య విచారకరమని కూటమి సఖ్యత జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక ఆసాంఘిక శక్తులు అరాచకవాదులు ఇలాంటి విద్వేషాలు రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జండా దిమ్మె పగలగొడతం పిరికిపంద చర్య అని, దీనికి పాల్పడిన వారిని విడిచిపెట్టబోమని తెలియజేశారు. ఈ విషయాన్ని స్థానిక ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు దృష్టికి తీసుకెళ్లగా సాను కూలంగా స్పందించి స్థానిక సీఐ, జిల్లా ఎస్పీ కి చెప్పి ఈ దారుణానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్ష పడేలాగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తాము పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో కూలికి వెళ్ళిన దబ్బులను రూపాయి రూపాయి పోగుచేసుకుని దిమ్మ కట్టుకున్నామని, అర్ధరాత్రి ఎవరూ లేని సమయంలో ఈ చర్యకు పాల్పడ్డారని అన్నారు. పోలీసులు తగు న్యాయవిచరణ చేసి నిందితులను శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు కావేటి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కాటూరి శ్రీనివాసరావు మాస్టారు, మండల ఉపాధ్యక్షులు ఆకుల సాంబశివరావు, మండల ప్రధాన కార్యదర్శులు రామయ్య వెంకటేష్, కార్యదర్శులు గంగిశెట్టి వెంకటేశ్వరరావు, జాన్ బాబు, ఎక్స్ ఎంపీటీసీ ఎనుముల రాంబాబు, నాగినేని సునీల్ కుమార్ పసుపులేటి శ్రీనివాసరావు, తమ్మన రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి రూ.ఐదు లక్షల చెక్కు అందజేత



**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కొంకి మోహనరావు కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కును బుధవారం టీడీపీ నాయకులు అందజేశారు. తాడేపల్లి పట్టణం అమరారెడ్డినగర్‌కు చెందిన టీడీపీ కార్యకర్త కొంకి మోహనరావు రోడ్డు ప్రమాదంలో జనవరి 17వ తేదీన మరణించారు. కొంకి మోహనరావు టీడీపీ సభ్యత్వం కార్డు కలిగి ఉన్నారు. దానితో ఆ కుటుంబానికి మంజూరు అయిన టీడీపీ సభ్యత్వ ఇన్సూరెన్స్ సొమ్ము రూ. 5 లక్షల చెక్కును మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక నాయకులు మృతుని ఇంటివద్దకు వెళ్ళి అందించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కష్టకాలంలో తమ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్‌కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. కష్టకాలంలో టీడీపీ సభ్యత్వమే తమ కుటుంబానికి బరోసా అయిందని మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు. తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా కుటుంబ పెద్దల్లా ఆదుకుంటున్నారని అన్నారు. వ్యక్తిగత శ్రద్ధతో పాటు వ్యవస్థాగతంగా కార్యకర్తలకు భరోసా ఉండాలన్న ఉద్దేశ్యంతో బీమా సదుపాయం కూడా ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి ధారదాసు, సీనియర్ నాయకులు మండవ గోపాలరావు, అడ్డంకి మురళి, కొయ్యగోర మల్లేశ్వరరావు,బండి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువు ప్రశాంతిని ఆశీర్వదించిన డాక్టర్ అశోక్ కుమార్

**మాచవరం, మేజర్ న్యూస్ :** గురజాల నియోజకవర్గం లోని మాచవరం గ్రామానికి చెందిన గద్దం ఆనంద్ బాబు కుమార్తె వివాహం సందర్భముగా నూతన వధువు గద్దం ప్రశాంతి నీ ఆశీర్వదించి అక్షింతలు వేసి జీవించారు. ముందుగా శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్, వైయస్ఆర్ సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి , పిడుగురాళ్ల ప్రముఖ న్యాయవాది దారా చెన్నయ్య గద్దం రోసి బాబు తదితరులు పాల్గొన్నారు.



## లింగాయపాలెంలో రూ.42 లక్షలతో పనులు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** గుంటూరు రూరల్ మండలం లాలుపురం గ్రామ పంచాయతీ లింగాయపాలెంలో అభివృద్ధి పనులకు ప్రభుత్వ అధికారులు శ్రీకారం చుట్టారు. గ్రామంలో పైపులైను, స్మశాన వాటిక ప్రహరీ నిర్మాణం కు రూ.42 లక్షలు మంజూరు అయినాయి. నిర్మాణ పనుల గురించి గ్రామస్తులతో పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, డిప్యూటీ ఎంపీడీవో కె. శ్రీనివాస రావు, పంచాయతీ కార్యదర్శి షేక్ మహబూబ్ సుభాని చర్చించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏపీలో లారీ యజమానులకు గుడ్ న్యూస్

**హరిత పన్ను తగ్గిస్తూ ప్రభుత్వం నిర్ణయం**

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఏపీలో ఎన్నికలకు ముందు లారీ యజమానుల సంఘాలతో జరిగిన పలు భేటీల్లో కూటమి హరిత పన్ను తగ్గిస్తామని హామీ ఇచ్చింది. తాజాగా ఈ పన్నును తగ్గిస్తున్నట్లు ఏపీ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. గతంలో వాహనదారులు గరిష్టంగా ఏటా రూ.20 వేల వరకు హరిత పన్నును చెల్లించేవారు. కేబినెట్ నిర్ణయంతో ఇకపై 7-12 ఏళ్ల వాహనాలకు ఏడాదికి రూ.1,500, అలాగే 12 ఏళ్లు దాటిన వాహనాలకు రూ.3 వేల హరిత పన్నును ప్రభుత్వం వసూలు చేయనుంది.

## ఇంటర్నేషనల్ యోగాపై ప్రభుత్వ అధికారులకు అవగాహన కార్యక్రమం



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్నేషనల్ యోగ పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా యోగా గురువులు వివిధ రకాల ఆసనాలను వేసి వారికి చూపించారు ప్రతిరోజుయోగ చేయటం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిదని మనసు ప్రశాంతంగా ఉంటుందని వారు తెలిపారు ఈ సందర్భంగా యోగాంధ్ర మండలస్థాయి కమిటీ చైర్మన్ ఎంపీడీవో వెంగళరావు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు యోగ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు ,మండల యోగా కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మాచవరం ఎస్ఐగా రోశయ్య బాధ్యతలు స్వీకరణ



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఎం.రోశయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు గుంటూరు రైల్వే పోలీస్ విభాగంలో పనిచేస్తూ పదోన్నతి పై మాచవరం ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు ఇప్పటివరకు పని చేసిన కే సతీష్ లాంగ్ లీవ్ పై వెళ్లారు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపడితే కటిక చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది నూతన ఎస్సై యం.రోశయ్య ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు .

## సీపీఐ నేత గుంటకను పరామర్శించిన రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



**తాడేపల్లి,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మంగళగిరి నియోజకవర్గ నాయ కులు, సిపిఐ సీనియర్ నాయ కులు గుంటక సాంబిరెడ్డిని బుధ వారం సాయంత్రం పెనుమాక లోని ఆయన నివాసంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.వి.వి. ప్రసాద్, సిపిఐ కృష్ణాజిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు,మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా రామకృష్ణ, ముప్పాళ్ళ, కె. వి.వి. ప్రసాద్, ఇతర నాయకులు సాంబిరెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా





**నరసరావుపేట మేజర్ న్యూస్**

నరసరావుపేట పట్టణంలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాల నందు ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు రాష్ట్ర గ్రంథాలయాల చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు 265 మంది యువతకు ఉద్యోగ అవకాశం లభించింది జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజిరావు ఎమ్మెల్యే డా"అరవింద బాబు ఉద్యోగాలను సాధించిన యువతకు నియామక పత్రాలను అందించి అభినందించారు ఈ కార్యక్రమంలో యువత కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

- **జాబ్ మేళాలో పాల్గొన్నా 23 ప్రముఖ కంపెనీలు**
- **265 మందికి ఉద్యోగ అవకాశం**

## రథోత్సవంలో ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరులోని నాజ్ సెంటర్ లో నిర్వహించిన ఆంజనేయ స్వామి రథోత్సవం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల కోలాహలం మధ్య స్వామి వారి రథోత్సవం చేపట్టారు. రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. జైశ్రీరామ్ అంటూ, జైభజరంగభళి అంటూ భక్తులు ఆంజనేయుని స్తుతించారు. రథోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ భక్తులతో మమేకమయ్యారు. కార్యక్రమంలో అధికారులు, భక్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగాపై ప్రజల్లో అవగాహన కల్పించండి

(మొదటి పేజీ తరువాయి)

మేయర్ సజీల, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కే ఖాజావలి, ఆర్డిఓ శ్రీనివాసరావు, వివిధ యోగా అసోసియేషన్ ప్రతినిధులు, ఇతర జిల్లా అధికారులతో కలిసి యోగాసనాలు సాధన చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ ఎ. భార్గవ్ తేజ మాట్లాడుతూ యోగాలోని వివిధ అంశాలపై ప్రజలందరికీ అవగాహన కల్పిస్తామని తెలిపారు. యోగాంధ్ర-2025 థీమ్‌తో నెల రోజుల పాటు వివిధ ప్రాంతాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ తెలిపారు. ప్రముఖులు, మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు, ఇతర రంగాలకు చెందిన వ్యక్తులతో ప్రజలను యోగాకు సన్నద్ధం చేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని, యోగాపై నెల రోజుల పాటు జిల్లా నలుమూలలా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, యోగా దినోత్సవంలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రజలందరికీ యోగా పట్ల అవగాహన, ఆసక్తి కలిగించే ఉద్దేశంతో ఈ నెలరోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టి అవగాహన ర్యాలీలు, మారథాన్ పరుగు, రంగోలి, విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించడం ద్వారా చిట్ట చివరి వ్యక్తి వరకు యోగా చేరేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



మండల, వార్డులలో జరిగే యోగా కార్యక్రమాలకు అసరమైన ట్రైనర్లను ఏర్పాటు చేసామన్నారు. మండల స్థాయిలో నిర్వహించే కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయడం జరుగుతుంది తెలిపారు. జిల్లా దేవాలయ శాఖ పరిధిలోని అన్ని దేవాలయా ల్లోనూ ఈ నెలరోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల రోజుల పాటు జరిగే యోగాంధ్రా 2025 కార్యక్రమం విజయవంతం చేసేలా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్య అధికారులు, వివిధ యోగ అసోసియేషన్ ప్రతినిధులు సభ్యులు, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చర్చలు సఫలం -బదిలీలకు మార్గం సుగమం

(మొదటి పేజీ తరువాయి)

సంఖ్య 20 దాటిన తర్వాత రెండో పోస్టు కేటాయిస్తారు. ఉన్నత పాఠశాలల్లో నిర్వహించే ప్రాథమిక పాఠశాలలను విడిగా (యూడైస్‌తో సహా) నిర్వహిస్తారు. పనిభారం ఎక్కువయ్యే సందర్భంలో ఆయా సబ్జెక్టుల అవసరం మేరకు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్/ సర్‌ప్లస్ ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తారు. ఎనిమిదేళ్ల సర్వీసు పూర్తయిన ఉపాధ్యాయులు వారి సొంత మేనేజ్‌మెంట్‌కు అప్పగింత స్టడీ లీవ్‌లో ఉన్న ఉపాధ్యాయుల్లో ఈ ఏడాది ఆగస్టు 31లోపు విధుల్లో చేరేవారి స్థానాలను బదిలీల్లో చూపరు. ప్రస్తుత బదిలీల్లో బ్లాకింగ్ విధానం ఉండదు. అన్ని స్థానాలను చూపిస్తారు. మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో 1,382 మంది ఎస్జీటీలకు పీఎస్ హెచ్ఎంగా పదోన్నతి కల్పిస్తారు. రెండుసార్లు పునర్విభజన(రీ అపోర్షన్‌మెంట్)కు గురయ్యే ఉపాధ్యాయులకు 7 పాయింట్లు ఇస్తారు. ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్య పరిష్కారానికి జూన్ నెలలో కమిటీ ఏర్పాటు. బదిలీల అనంతరం జూలై లేదా ఆగస్టులో ఎంఈవో, ప్రధానోపాధ్యాయుల పరస్పర బదిలీపై నిర్ణయం తీసుకుంటారు. మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 120 దాటితే పీఎస్‌హెచ్ఎంను అదనంగా (1o5) కేటాయిస్తారు. సమాంతర తెలుగు మాధ్యమం అంశంపై విద్యాశాఖ మంత్రితో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకున్నారు

**ఉపాధ్యాయుల బదిలీలకు ఉత్తర్వులు జారీ**

ఉపాధ్యాయుల బదిలీలకు ప్రభుత్వం మంగళవారం అర్ధరాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ప్రధానోపాధ్యాయులు ఐదేళ్లు, ఉపాధ్యాయులు ఎనిమిదేళ్లు సర్వీసు పూర్తయితే తప్పనిసరిగా బదిలీ కావలసి ఉంటుందని పేర్కొంది. కేటగిరి -1కి ఒక పాయింట్, కేటగిరి-2కి రెండు పాయింట్లు, కేటగిరి-3కి మూడు పాయింట్లు, కేటగిరి-4కి ఐదు పాయింట్లు, ఐదు స్టేషన్ పాయింట్లు ఇవ్వనున్నట్లు వెల్లడించింది. సర్వీస్ పాయింట్లు ఏడాదికి 0.5గా పేర్కొంది. మే 31 నాటికి ఖాళీలు, పదవీ విరమణ చేసే స్థానాలు, హేతుబద్ధీకరణ ఖాళీలు, తప్పనిసరిగా బదిలీ అయ్యే స్థానాలు, ఏడాదికిపైగా గైర్హాజరైన టీచర్ల ఖాళీలు, స్టడీ లీవ్ ఖాళీలను చూపించినున్నట్లు ప్రభుత్వం వివరించిం.

## గుంటూరులో భారీ వర్షం

(మొదటి పేజీ తరువాయి)

మురుగు కాల్వల్లో నీరు ఎక్కువగా చేరింది. దీనివల్ల కొన్నిచోట్ల రెండు రోజులు కురిసిన చిన్న వర్షానికి కాల్వల వద్ద దుర్గంధం వెదజల్లుతోంది. కార్పొరేషన్ సిబ్బంది సిబ్బంది ఏం చేస్తున్నారు? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇక గుంటూరు జిల్లాలో పలు రూరల్ ప్రాంతాల్లో కూడా వర్షం అక్కడక్కడ చెదురుముదురుగా ఒక మోస్తరు భారీ వర్షం పడింది. దీంతో బుడంపాడు, నారాకోడూరు, తెనాలి మార్గంలో పొలాల్లో కూడా అక్కడక్కడ నీరు నిలిచింది. వర్షం పోయిన తర్వాత రెండు రోజులకు రైతులు వ్యవసాయ పనులు చేసే అవకాశం కూడా ఉంది. వాతావరణ కేంద్రం జరిగినట్లు మే 27న కాకుండా వారం ముందే ఋతుపవనాలు ప్రవేశించినట్లు కనిపిస్తోంది. ఈనెల 25 నుంచి రోహిణి కార్తె ప్రారంభం కాబోతోంది. రోహిణి కార్తికి.ముందు ఇలా వర్షాలు కురవటం గత 13 సంవత్సరాలతో పోల్చుకుంటే మళ్లీ ఇప్పుడు కనిపిస్తోందని పలువురు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఋతుపవనాలు జూన్ 1 నాటికి పూర్తిగా విస్తరిస్తే గత ఏడాది కంటే ఈ సంవత్సరం ఎక్కువ వర్షాలు పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే గత ఏడాదితో పోల్చుకుంటే ఈ సంవత్సరం వారం ముందే రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించే అవకాశం ఉంది. దీని తగ్గట్టు వ్యవసాయ శాఖ అధికారులు కూడా రైతులకు అవసరమైన మేరకు విత్తనాలను సిద్ధం చేసే పనిలో ఉన్నారు. ఈ రెండు రోజుల తర్వాత వర్షాలు తగ్గితే రోహిణి కార్తి ప్రభావం వల్ల మరో మూడు నాలుగు రోజులు ఎండలు ఉండే అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తోంది. మొత్తం మీద గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది వర్షాలు ముందు వచ్చినట్లేనని చెబుతున్నారు.

## రాష్ట్రంలో దాడులకు గురైన మహిళలకు భరోసా, భద్రత కల్పిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

వసతి పొందుతున్న మహిళలతో మాట్లాడి వారికి అందిస్తున్న సౌకర్యాలు తెలుసుకున్నారు, మౌలిక సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ విలేకరులతో మాట్లాడుతూ అన్యాయానికి గురైన మహిళలను సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా నడపటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో మిషన్ శక్తిలో భాగంగా శక్తి సదన్ లను స్వచ్ఛంధ సేవ సంస్థలు, ప్రభుత్వం అధ్వర్యంలో నడుస్తున్నాయన్నారు. దేశ వ్యాప్తంగా 441 శక్తి సదన్‌లు ఉన్నాయని, రాష్ట్రంలో 27 శక్తి సదన్ లు నడుస్తున్నాయన్నారు. శక్తి సదన్ భవనాల పరిస్థితి, ఇతర మౌలిక సౌకర్యాలు, పనితీరును పరిశీలించేందుకు నంబూరులోని జెఎంజె శక్తి సదన్ ను, మహిళా ప్రాంగణంలోని శక్తి సదన్ ను సందర్శించి వాటిలో వసతి పొందుతున్న మహిళలతో మాట్లాడి నిర్వహణ తీరును తెలుసుకోవటం జరిగిందన్నారు. వీటి నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు అందిస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం తగ్గకుండా మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తుందన్నారు. శక్తి సదన్ లో బాధిత మహిళలకు వసతి , ఆహారం, ఆరోగ్యంతో పాటు, అవసరమైన వారికి లీగల్ సహాయం అందిస్తారని, అదే విధంగా భవిష్యత్తులో వారికి స్వయం ఉపాధికి అవసరమైన విద్యా, ఇతర నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. బాధిత మహిళలకు చిన్నారులు ఉంటే వారికి వసతి కల్పించి విద్యా, ఉపాధి అవకాశలపై శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. స్వచ్ఛంధ సేవా సంస్థల అధ్వర్యంలో నడుస్తున్న కొన్ని శక్తి సదన్ లలో అశ్రమం పొందుతున్న బాధిత మహిళలకు వివాహాలు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఐదు సంవత్సరాలుగా శక్తి సదన్ లకు కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ మంజూరు చేసినా రాష్ట్ర ప్రభుత్వం కనీసం మ్యాచింగ్ గ్రాంట్లు మంజూరు చేయలేదని తెలిసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గతంలో పెండింగ్ లో ఉన్న నాలుగు మ్యాచింగ్ గ్రాంట్లను విడుదల చేసిందన్నారు. ప్రభుత్వం సకాలంలో నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటేనే బాధిత మహిళలకు వసతి కల్పిస్తున్న శక్తి సదన్ ల నిర్వహణ సక్రమంగా కొనసాగుతుందన్నారు. గత ప్రభుత్వంలో శక్తి సదన్ లో వసతి పొందిన మహిళలు స్వయం ఉపాధి ద్వారా వచ్చిన నగదును ప్రభుత్వ గ్రాంట్ లు వచ్చే వరకు నిర్వహణ ఖర్చులకు అందించిన పరిస్థితులు ఉన్నాయన్నారు. అన్యాయానికి గురైన మహిళలకు భద్రత, భరోసా కల్పించే కార్యక్రమాలు సక్రమంగా అమలు చేయటానికే రాష్ట్ర మహిళా కమిషన్ ఉందన్నారు. గత ప్రభుత్వంలో మహిళా కమిషన్ పూర్తిగా నిర్వీర్యం అయ్యిందని, ప్రస్తుతం మహిళా కమిషన్ తీరు పూర్తిగా మార్చుకొని రాష్ట్రంలో అపదలో ఉన్న మహిళలకు, అన్యాయానికి గురైన మహిళలను ఆదుకుని న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. బాధిత మహిళలకు సత్వరమే న్యాయం అందించేందుకు పోలీస్, ఒన్ స్టాప్ సెంటరు, మహిళా ప్రాంగణం అధికారులు సమన్వయం చేసేలా రాష్ట్ర మహిళా కమిషన్ చర్యలు తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వంలో అమరావతిలో మహిళలపై జరిగిన దాడులపై జాతీయ మహిళా కమిషన్ లో పెండింగ్ లో ఉన్న పిర్యాదులను విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. దాడులకు, అన్యాయాలకు గురైన మహిళలకు వసతి కల్పించటానికి ప్రభుత్వం శక్తి సదన్ లను నిర్వహిస్తుందని, మహిళలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ సెక్రటరీ బి.వసంత బాలా, జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరక్టర్ విజయలక్ష్మీ, మహిళా ప్రాంగణం మేనేజరు రమణశ్రీ, ఏడీ నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

# తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం

- మంత్రివర్గం ఏకగ్రీవంగా ఆమోదం - సీఎం, లోకేష్, ఎమ్మెల్యే జూలకంటి కృతజ్ఞతలు

**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**

2022లో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలానికి చెందిన టీడీపీ కార్యకర్త తోట చంద్రయ్యను వైసీపీ నాయకులు అత్యంత దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ హత్యతో చంద్రయ్య కుటుంబం తీవ్ర ఆర్థిక సమస్యల్లో చిక్కుకుంది. కుటుంబానికి పెద్దదిక్కును కోల్పోయిన తోట కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఉందని కూటమి ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలో మే 20, 2025న నిర్వహించిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి తోట చంద్రయ్య కుమారుడు వీరాంజనేయులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్న ప్రతిపాదనను తీసుకొచ్చారు. ఈ ప్రతిపాదనకు మంత్రివర్గం సభ్యులు ఏకగ్రీవంగా అంగీకారం తెలిపారు.

**సీఎం చంద్రబాబు స్పందన**

తోట చంద్రయ్య హత్య ఒక రాజకీయ ప్రేరిత దుర్ఘటన. ఆ కుటుంబం ఇప్పటికీ ఆ సంఘటన వలన ఎదురయ్యే ఆర్థిక, మానసిక వేదనలతో పోరాడుతోంది. ప్రభుత్వం తరపున మానవతా దృష్టికోణంతో వారిని ఆదుకోవడం అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు.

**కృతజ్ఞతలు తెలియజేసిన తోట వీరాంజనేయులు**

తనకు ప్రభుత్వం అందించిన ఉద్యోగం మరిచిపోలేనిది అని చెబుతూ, తండ్రి ఆశయాలను నెరవేర్చేందుకు తనవంతు పాత్ర పోషిస్తానని తోట వీరాంజనేయులు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకి, మంత్రి నారా లోకేష్‌కి, మంత్రివర్గానికి, మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

**టీడీపీ నేతల హర్షం**

ఈ నిర్ణయాన్ని స్వాగతించిన మాచర్ల నియోజకవర్గ టీడీపీ నేతలు, ఇది సరైన నిర్ణయం. చంద్రయ్య కుటుంబం ఎదుర్కొన్న బాధను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవడం అభినందనీయమని వ్యాఖ్యానించారు.

## మే 31 వరకు పుణ్య శ్లోక అహల్య భాయ్ జయంత్ ఉత్సవాలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :**

కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మే 21 నుండి మే 31 వరకుపుణ్య శ్లోక అహల్య భాయ్ జయంత్ ఉత్సవాల్లో భాగంగా డొంక రోడ్లోలో టీచర్స్‌తో మీటింగ్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ మహిళా అధ్యక్షులు నాగ మల్లేశ్వరి యాదవ్ మాట్లాడుతూ ఆమె చిన్న వయసులోనే వివాహం చేసుకొని భర్తని కుమారుని కోల్పోయినప్పటికీ ధైర్య సాహసాలతో ఆమె పరిపాలన 30 సంవత్సరాలు ఏకతాటిగా ప్రజల సంక్షోభం కోసం ప్రజల అభివృద్ధి కోసం పోరాటం చేసిన రాజమాత అహల్య బాయ్ హెల్వర్ అని భారతదేశంలో ప్రసిద్ధి చెందిన దేవాలయాలు 200 పైగా నిర్మాణం చేసి ఘాట్లు రోడ్లు సత్రాలు నిర్మించిన గొప్ప వ్యక్తి అహల్య భాయ్ హల్కరణ కొనియాడారు. ఆమె జీవిత చరిత్ర గురించి అందరూ తెలుసుకునే విధంగా ఈ పది రోజులు ఉత్సవాలు జరుపుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షురాలు మంత్రి సుగుణ, పార్టీ సెక్రెటరీ జూపూడి భవాని మహిళా మోర్చా ఉపాధ్యక్షులు వాణి వెంకట పాల్గొన్నారు.

## బీసీలకు రక్షణ చట్టం వెంటనే అమలు జరపాలి



**గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్:**

వెనకబడిన తరగతుల( బీసీ ల)పై రోజురోజుకూ దాడులు పెరిగిపోతున్నాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ అన్నారు. గుంటూరు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయం లో క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానం మేరకు బీసీలకు రక్షణ చట్టం అమలు చేయాలని, బి సి లకు చట్టసభల లో 33%, స్థానిక సంస్థలు- నామినేటెడ్ పోస్టులు-నామినేషన్ వర్క్స్ లలో 34% రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు,ఇంకా బీసీల సంక్షేమం- అభివృద్ధి కోసం నియమించిన అన్ని కమిషన్లు రాష్ట్రంలో బీసీలు 52 శాతంగా ఉన్నారని,వారు సామాజికంగా- ఆర్థికంగా-రాజకీయంగా అన్ని రంగాలలో వెనకబాటులో గురయ్యారు.

అలాగే బీసీ నిరుద్యోగుల కోసం ఎస్సీ ఎస్టీల వలెనే బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని,ఉద్యోగుల ప్రమోషన్ల లో కూడా రిజర్వేషన్లివ్వాలని వారు కోరారు. ఇంకా బీసీ గురుకుల విద్యాలయాలు,స్టడీ సర్కిళ్లు,వసతి గృహాలను సకల సౌకర్యాలతో,బీసీ విద్యార్థులకు నిర్మించాలని క్రాంతి కుమార్ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంత రావు , తెనాలి నియోజకవర్గం బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణ పాల్గొన్నారు.

# 3 వంతెనల దగ్గర డ్రైనేజి సమస్య లేకుండా పటిష్ట చర్యలు

## నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరంలోని 3 వంతెనల దగ్గర డ్రైనేజి సమస్య లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి 3 వంతెనల దగ్గర పర్యటించి వర్షపు నీరు నిలబడకుండా తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ శంకర్ విలాస్ ఆర్.ఓ.బి తరువాత గుంటూరు పశ్చిమ, తూర్పు నియోజకవర్గాలకు అతి ముఖ్యమైన వారధిగా 3 వంతెనల మార్గం ఉందని, త్వరలో ఆర్.ఓ.బి పనులు ప్రారంభిస్తే ట్రాఫిక్ మళ్లింపునకూ ఇదే మార్గం అవుతుందన్నారు. అటువంటి కీలకమైన ప్రాంతంలో రోడ్ల విస్తరణకు స్తల సేకరణ కూడా చేయడం జరిగిందన్నారు. కాని చిన్నపాటి వర్షానికి కూడా ఈ ప్రాంతం బురదతో మునుగుట వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కారానికి శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణం మురుగు నిలవకుండా డ్రైన్ నిర్మాణం చేయాలని, స్తల సేకరణ జరిగిన ప్రాంతంలో రోడ్డు నిర్మాణం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. అవుట్ ఫాల్ డ్రైన్ వెంట్ కూడా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం ఉన్న డ్రైన్లు మరియు కల్వర్టుల వద్ద సిల్ట్‌ను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సదరు పర్యటనలో యస్.ఈ నాగమల్లేశ్వరరావు, కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, ఈ.ఈ సుందరరామిరెడ్డి, డి.ఈ.ఈ లు హనీఫ్, నాగభూషణం ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఏపీ పారిశ్రామిక రంగాన్ని అగ్రగామి చేస్తాం

## ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

పారిశ్రామిక రంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతామని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ అన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ను బుధవారం చైర్మన్ డేగల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి భారత్ తో ఆయన పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామికరంగ , ఏపీఐడీసి పరిస్థితి గురించి మాట్లాడుకున్నారు. పోయిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో పారిశ్రామిక రంగం కుదేలై అయిపోయిందని, కార్పొరేషన్లు నీరుగారిపోయాయని అన్నారు. అప్పటి అధికార వైసీపీ నేతల దందాలు, దౌర్జన్యాలు, దోపిడీకి భయపడి అనేక కంపెనీలు రాష్ట్రం నుంచి పారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైపోయిన కార్పొరేషన్ ను తిరిగి గాడిలో పెట్టేందుకు తగిన కృషి చేయాలని మంత్రిని కోరినట్లు చైర్మన్ డేగల ప్రభాకర్ ఈ సందర్భంగా చెప్పారు. ప్రతి ఇంటి నుంచి ఒక ఎంటర్ ప్రెన్యూర్‌ని తయారు చేసే విధంగా కృషి చేస్తామని, పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తామని ప్రభాకర్ పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రతి జిల్లాలో ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు తగిన ప్రణాళికను సిద్ధం రూపొందిస్తున్నట్లు డేగల ప్రభాకర్ చెప్పారు.

# 63వ రోజుకు పారిశుద్ధ్య కార్మికుల నిరవధిక సమ్మె..

**అధికారులు ప్రజా ప్రతినిధులు దిగొచ్చే వరకు పోరాటం...**




**నరసరావుపేట, మేజర్ న్యూస్ :**

తమ సమస్యలు పరిష్కరించే వరకు ఎట్టి పరిస్థితుల్లో పోరాటం ఆపేది లేదని అధికారులు, ప్రజాప్రతినిధులు దిగి వచ్చే వరకు వివిధ రూపాలలో తమ నిరసన శాంతియుతంగానే వ్యక్తం చేస్తామని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు హెచ్చరిస్తున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు నరసరావుపేట పురపాలక సంఘం కార్యాలయం ఎదుట చేపట్టిన చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 63 వ రోజుకు చేరుకుంది. 63 రోజుల నుండి కార్మికులు నిరవధిక సమ్మె ద్వారా నిరసన వ్యక్తం చేస్తున్నా అధికారులు ప్రజా ప్రతినిధులు, స్పందించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్ మాట్లాడుతూ ఆప్కాస్ లో ఉన్న మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆప్కాస్ లో ఉన్న మిగతా కార్మికులకు రూ 21 వేలు వేతనం ఇస్తున్నప్పటికీ అదే విధానంలో 6 ఏళ్లుగా పనిచేస్తున్న 40 మంది కార్మికులకు నెలలో 30 రోజులు పని చేసినా సగం రోజులకే వేతనాలు ఇస్తున్నారని అనేకమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేదని పైగా ఇష్టముంటే విధుల్లోకి రండి లేకపోతే తప్పుకోవాలంటూ హెచ్చరించడంతో గత్యంతరం లేక శాంతియుత పోరాటం చేస్తున్నామన్నారు. నెల రోజులు పని చేస్తే 10 నుంచి 15 రోజులకు వేతనం ఇస్తే కార్మికుల కుటుంబాలు ఎలా గడవాలని ప్రశ్నించారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి మున్సిపల్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఏమాత్రం ఫలితం లేదన్నారు. కార్మికుల ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వాలు కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ కార్మికుల జీవితాలను రోడ్డును పడేస్తున్నాయన్నారు.

పారిశుద్ధ్య కార్మికులు నిరవధిక సమ్మెకు పూనుకున్న నేపథ్యంలో రోజుకు రూ .700 వేతనం ఇచ్చి ప్రయివేటు వ్యక్తుల చేత పారిశుధ్య పనులు చేయిస్తు న్నారని అవే వేతనాలు తమకు ఇస్తే తామే పని చేస్తామన్నారు. 6 ఏళ్లుగా విధులు నిర్వహించిన తమను ఇబ్బందులకు గురి చేయడం వివక్ష చూపడం ఎందుకన్నారు. కార్మిక చట్టాలు అమలులో ఉన్నప్పటికీ కార్మికుల పరిస్థితి అయోమయంగా తయారైందని అదే 4 లేబర్ కోడ్ లు అమలు జరిగితే కార్మికుల పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.తమ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు..

# రోడ్డుకు అడ్డంగా వేసిన షెడ్డుని తొలగించండి

## మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ వారికి వినతి

**మంగళగిరి, మేజర్ న్యూస్:** తమ వీధి నుంచి నడకమార్గం రోడ్డును పూర్తిగా ఆక్రమించి వేసిన షెడ్డుని తొలగించమని యర్ర బాలెం శ్రీనగర్ కాలనీ 60 లింకుల రోడ్డులోని మూడవ వీధి నివాసితులు స్థానిక శాసనసభ్యులు, విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్, సీఆర్డీఏ, మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ అలీం బాషా, అడిషనల్ కమిషనర్ కె.శకుంతలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం అడిషనల్ కమిషనర్‌ను కలిసి ఒక వినతి పత్రం అందజేశారు. శ్రీనగర్ కాలనీ 60 లింకుల రోడ్డులోని మూడవ వీధి నుంచి ఆ రోడ్డుపైకి వచ్చే దారిని ఒక వ్యక్తి పూర్తిగా ఆక్రమించి షెడ్డు వేసి అద్దెకు ఇచ్చారు. ఈ షెడ్డు అడ్డంగా ఉన్నందున ఆ వీధిలోని వారు ఈ రోడ్డుపైకి రావడానికి దారి లేదు. అలాగే, ఆ వీధి కాలువలను ఈ రోడ్డులోని మెయిన్ కాలువకు కలపడానికి కూడా అవకాశంలేదు. దాంతో ఆ ఇళ్లలోని కాలువల నీరు ఇళ్ల ముందర, పక్కన నిలిచిపోతోంది. మురుగు నీరు నిల్వ ఉండటం వల్ల ఆ వీధిలోని వారికి దుర్వాసన వెలువడుతోంది. రోడ్డు స్థలం ఆక్రమించి షెడ్డు వేసినందున ఆ వీధిలోని ఇళ్లకు కొత్త విద్యుత్ లైన్ వేయడానికి అవకాశంలేదు. దాంతో వారు లోఓల్టేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. ఆ వీధిలోని మహిళలు ట్రంకు రోడ్డువైపు శ్రీ లక్ష్మీ మౌర్య దాబా పక్కగా వెళుతుంటే, అక్కడ పగలు, రాత్రి తాగుబోతులు రోడ్డుకు అడ్డంగా నిలబడి మద్యం తాగుతున్నారు. మహిళలు పట్టపగలే రావడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇక రాత్రిళ్లు రావడానికి మరీ ఇబ్బందిపడుతున్నారు. 60 లింకుల రోడ్డుకు, కాలువలకు అడ్డంగా ఆ షెడ్డు వేయడం వల్ల తమ వీధి వారందరికీ సాధారణ రాకపోకలకు ఆటంకంగా ఉందని తెలిపారు. ఆ వీధి రోడ్డుని పూర్తిగా ఆక్రమించి వేసిన షెడ్డుని తొలగించి, ఆ వ్యక్తికి ప్రభుత్వం మరోచోట ఇంటి స్థలం ఇవ్వమని వారు కోరుతున్నారు. ఆ పక్కనే మరో 70 గజాల ఖాళీ స్థలం కూడా ఆ షెడ్డు వేసిన వ్యక్తే ఆక్రమించారు. ఆ షెడ్డుని తొలగించి,



వీధికి అడ్డంగా నిర్మించిన షెడ్డు. పక్కన ఖాళీ స్థలం

ప్రస్తుతానికి ఆ ఖాళీ స్థలంలో వారు షెడ్డు వేసుకుంటే, తమ వీధి నుంచి నడకకు మార్గం, కాలువల నీరు పారడానికి, విద్యుత్ లైన్ లాగడానికి అవకాశం ఉంటుందని ఆ వీధి వాసులు విన్నవించారు. ఏప్రిల్ 4న మంగళగిరి డాన్ బాస్కో పాఠశాల ప్రాంగణంలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చే సమయంలో ఆ వీధివాసులు మహిళలతో సహా మంత్రి లోకేష్ టీమ్‌కు తమ బాధలు వివరించి, ఫొటోలతో కూడిన ఒక వినతి పత్రం అందజేశారు. ఆ తర్వాత నగరపాలక సంస్థ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. దాంతో, నగరపాలక సంస్థ వారు ఆ ఆక్రమణదారునికి నోటీస్ ఇచ్చారు. ఆక్రమణదారుని నుంచి స్పందన లేదు. అద్దెకు ఉన్నవారిని కూడా ఖాళీ చేయమని నగరపాలక సంస్థ వారు చెప్పారు. వారి నుంచి కూడా స్పందన లేదు. ఇది తమ వీధి మొత్తానికి సంబంధించిన సమస్య అయినందున, తమ నడక దారికి అడ్డంగా ఉన్న ఆ ఒక్క షెడ్డుని మాత్రమే వెంటనే తొలగించవలసిందిగా ఆ వీధివాసులు మళ్లీ బుధవారం అడిషనల్ కమిషనర్‌ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. తాము వచ్చి పరిశీలించి, సమస్యని పరిష్కరిస్తామని నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ కె.శకుంతల వారికి హామీ ఇచ్చారు.

# నిత్యాన్నదాన పథకానికి విరాళం

**పెదకాకాని మేజర్ న్యూస్ :**



పెదకాకాని గ్రామ వాస్తవ్యులు గరిక పాటి లక్ష్మికాంతం, వుయ్యూరు మాసమ్మ గార్ల జ్ఞాపకార్థం గరికపాటి రమేష్ కుమారుడు గరికపాటి వరుణ్ దేవ్ బుధవారం ఉదయం దేవస్థాన నిత్య అన్నదాన పథకమునకు రూ.1,00,116/– లు వెండి బిందె, వెండి గిన్నె విరాళం అందించినట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నదాన పథకమునకు భక్తులు విరివిగా విరాళము సమర్పించి ఆలయ అభివృద్ధికి సహకరించవలసిందిగా భక్తులకు విజ్ఞప్తి చేసినారు. అనంతరం దాతలకు ప్రత్యేక దర్శనం,వేద ఆశీర్వచనం చేయించి శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి చిత్రపటం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైట్ హౌస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ సోము వీర్రాజు



**మంగళగిరి మేజర్ న్యూస్:** మంగళగిరి గౌతమ బుద్ధా రోడ్డు ఆటోనగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వైట్ హౌస్ ( స్నాక్స్ స్టాటర్స్, ప్రైవేట్ థియేటర్, పార్టీ రూమ్స్) ను బుధవారం ఎమ్మెల్సీ సోము వీర్రాజు ప్రారంభించారు. అనంతరం వీర్రాజు మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ఆహార పదార్థాలకు భిన్నంగా పోషక విలువలతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించేందుకు వైట్ హౌస్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. వినియోగదారులకు ఆర్డరు ఇచ్చిన స్వల్ప వ్యవధిలోనే తయారు చేసి ఆహారాన్ని అందించటం జరుగుతుందని సోము వీర్రాజు అన్నారు. తక్కువ ప్లేస్ లో వినియోదారులకు వినోదం కోసం సినిమాలు, పుట్టినరోజు వేడుకలు జరుపుకునేందుకు అవసరమైన హాలు, రూమ్స్ చక్కగా ఏర్పాటు చేసిన రాకేష్ ను వీర్రాజు అభినందించారు. కొత్త కాన్సెప్ట్ తో వినియోగదారులకు ఒకే చోట విందు, వినోదం, వేడుకలు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించడం చాలా మంచిదన్నారు. పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్. డెవలప్మెంట్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న మంగళగిరిలో ప్రైవేట్ థియేటర్ పార్టీ రూమ్స్ సదుపాయంతో వైట్ హౌస్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మానసిక ప్రశాంతతకు ఇటువంటి వైట్ హౌస్ పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలపల్లి శ్రీనివాస రావు, ఇసునూరు అనిల్ చక్రవర్తి, రమేష్, వైట్ హౌస్ టీం తదితరులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లిలో బైక్ కారు "ఢీ"

## ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:**

పట్టణంలో బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. బైకును కారు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాలు పాలయ్యారు. ఈ ఘటనకు సంబంధించి పట్టణ ఎస్సై ఎం. పవన్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సత్తెనపల్లి మండలం గుడిపూడి గ్రామానికి చెందిన ఉప్పుతోళ్ల శ్రీనివాసరావు (48), శ్రీనివాస్ లు ఇద్దరు తాపీ పని కోసం బైకుపై పట్టణానికి వచ్చారు. ఈ క్రమంలో పిడుగురాళ్ల నుంచి గుంటూరు వైపు వెళుతున్న కారు వేగంగా వచ్చి బైక్ ను ఢీకొంది. ఈ ఘటనలో ఉప్పుతోళ్ల శ్రీనివాసరావు అక్కడికక్కడే మరణించగా, మరో కూలి శ్రీనివాస్ కు తీవ్ర గాయాలయ్యాయి. కాగా శ్రీనివాస్ కు సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో ప్రధమ చికిత్స చేసిన అనంతరం గుంటూరు జనరల్ ఆసుపత్రికి తరలించారు. మృతుడు శ్రీనివాసరావుకు భార్య ధనలక్ష్మి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం శ్రీనివాసరావు మృతదేహాన్ని సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పట్టణ ఎస్ఐ పవన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతినిత్యం యోగా సాధన చెయ్యాలి..

## - ఎంపీడీవో పావులూరి ఉమాదేవి




నూజెండ్ల మేజర్ న్యూస్:– ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతినిత్యం యోగా సాధన చేయాలని ఎంపీడీవో పావులూరి ఉమాదేవి అన్నారు. యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూజెండ్ల నందు యోగ అవగాహన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. మే21 నుండి జూన్ 21 వరకు అంటే నెల రోజులు పాటు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు మండలంలోని పలు గ్రామాలలో యోగ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుందని యోగాంధ్ర కార్యక్రమ చైర్మన్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు వేసవి సెలవులు ఉన్నందున ప్రతినిత్యం యోగా సాధన చేసుకునేందుకు గాను అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించడం జరుగు తుందని వేసవి సెలవుల్లో విద్యార్థులు యోగా చేసి ఆరోగ్యంగా ఆనందంగా ఉంటూ సాధన చేయాలని ఎండాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. విద్యార్థులు నిత్యం చదువు పట్ల ధ్యాస నిలిపేందుకు ధ్యానాన్ని సాధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి నలబోలు రవిచంద్ర, శిక్షణ నిర్వాకుడు వెంకట్ రత్నం, డిప్యూటీ తహసిల్దార్ బాలవెంకటేష్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో ఆంజనేయరాజు, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బ రామయ్య, వెలుగు సీసీ కొండలు ఎన్ఆర్ఈజీఎస్ టీఏ లు,ఫ్ఏలు గ్రామస్తులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలకు యోగా గురువు భారత్ : ఎంపిడిఓ బండి శ్రీనివాసరెడ్డి

## ఘనంగా యోగాంధ్ర ప్రచార కార్యక్రమం

**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో యోగాంధ్ర ప్రచార కార్యక్రమంను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ బండి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు యోగా గురువు గా భారత్ కొనసాగుతోందని వెల్లడించారు. యోగాసనాలను ప్రతి దినం ఆచరించడం ద్వారా ఆరోగ్యం గా ఉండొచ్చని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు శిక్షకుల సాయం తో నిర్వహించి అందరినీ జూన్ 21 న జరగబోయే అంతర్జాతీయ యోగ దినోత్సవం లో పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకం గా నిర్వహించ తలపెట్టినట్టు పేర్కొన్నారు. డిప్యూటీ ఎంపిడిఓ

ఏ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ యోగ కి బాగా ప్రాచుర్యం కల్పిస్తున్నారని ప్రశంసించారు. ఎం ఈ ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లల నుండి పెద్దల వరకు యోగ శిక్షణ నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని శక్తి యోగ సంస్థ శిక్షకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయం సిబ్బందికి యోగ శిక్షణలో మెళకువలను నేర్పించారు.



## సత్తెనపల్లిలో ఘనంగా యోగా దినోత్సవం

**- ప్రారంభించిన మునిసిపల్ కమిషనర్ నంబూరి ఆనంద్ కుమార్**



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** పట్టణ పురపాలక సంఘం ఆధ్వర్యంలో అంత ర్జాతీయ యోగా దినోత్సవంను మున్సిపల్ కమిషనర్ నంబూరి ఆనంద్ కుమార్ బుధవారం ఉదయం ప్రారంభించారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ పార్కు నందు ఈ యోగ దినోత్సవంను పుర ప్రముఖుల సమక్షంలో లాంచనంగా ప్రారంభించడం జరిగింది. దాదాపు 60 మంది ఈ యోగాలో పాల్గొన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం.వి సారధి, పురపాలక సిబ్బంది, పట్టణ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు



సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణం, మహారాష్ట్ర వీధిలోని శ్రీ భక్తాంజనేయ స్వామి వారి దేవస్థానంలో హనుమత్ జయంతోత్సవ కార్యక్రమం రెండో రోజు స్వామివారికి ఆలయ అర్చక స్వామి విజయ నరసింహాచార్యులు ఆధ్వర్యంలో విశేష అభిషేకములు, హనుమత్ హెూమం,విశేష పుష్పాలంకరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో తుమ్మల. శ్రీపతి, కే . బల రామకృష్ణ, వెంకటేశ్వర్లు, కృష్ణ సాయి, శివప్రసాద్, పవన్, వసుంధర, సుకన్య, ఉష పాల్గొన్నారు. తేనెటీ. వెంకటేష్, వెంకు బాయ్ దేవాలయానికి డమరికాన్ని అందించడం జరిగింది. దేవాలయ కమిటీ సభ్యులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## పాత్రికేయులపై దాడులు అమానుషం..

**- వైసీపీ యూత్ రాష్ట్ర నేత నూనె ఉమామహేశ్వరరెడ్డి**



**గుంటూరు మేజర్ న్యూస్:** ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతున్నారనే అక్కసుతోనే కూటమి నేతలు పాత్రికేయులపై దాడులకు తెగబడుతున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూనె ఉమామహేశ్వరరెడ్డి ధ్వజమెత్తారు. పల్నాడు జిల్లా, కారంపూడిలో కూటమి నేతల దాడికి గురైన సాక్షి టీవీ బ్యూరో ఇన్‌ఛార్జ్ అశోక్ వర్ధన్‌ను బుధవారం ఏటీ అగ్రహారంలోని ఆయన నివాసంలో స్థానిక కార్పొరేటర్ షేక్ రోషన్‌తో కలిసి వెళ్ళి పరామర్శించారు. ఆయనపై దాడి జరిగిన తీరును స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నూనె ఉమా మహే శ్వరరెడ్డి మాట్లాడుతూ, అశోక్‌పై జరిగిన దాడిని తీవ్రంగా తప్పుబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కుంభకోణాలు, అణగారిన వర్గాలపై దుర్మార్గాలు, అవినీతి పోకడలు పెచ్చుమీరాయని ఆరోపించారు. వాటిని ఎండగడుతున్నందునే ప్రజాస్వామ్య వ్యవస్థలో ఫోర్త్ ఎస్టేట్ అయిన పాత్రికేయ వ్యవస్థపై దాడులు, దౌర్జన్యాలకు దిగతున్నారని.. ఇది అత్యంత హేయమని.. ఆయన విమర్శించారు. రాజ్యాంగాన్ని పరిహాసం చేసే ఇటువంటి సిగ్గు చేటు పనులు పునరావృతం కాకుండా తక్షణమే బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆయన సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.

## పాఠశాలలకు చేరిన పాఠ్య పుస్తకాలు..

నూజెండ్ల మేజర్ న్యూస్:- నూజెండ్ల మండలానికి మొదటి విడతగా 20వేల టెస్ట్ బుక్స్, 4985 బ్యాక్స్ వచ్చినట్లు ఎంఈఓ-2 నల్లబోలు రవిచంద్ర బుధవారం తెలిపారు. మండల పరిధిలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ఏపీ మోడల్ స్కూల్, జెడ్పి, కస్తూర్బా, ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు కలుపుకొని మొత్తం 5000 మంది విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్, షూస్, బెల్ట్స్, డిక్షనరీస్ అందజేయాల్సి ఉందని చెప్పారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర 2025-2026 విద్య సంవత్సరం ప్రారంభ సమయానికి రెండో విడతగా 2000 టెస్ట్ బుక్స్ రావాల్సి ఉందని పేర్కొన్నారు. సకాలంలోనే ఆయా పాఠశాలలకు పుస్తకాలు పంపిణీ చేయనునట్లు వివరించారు.



# మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ 34 వర్ధంతి వేడుకలు

**గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్:** భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 34 వర్ధంతి వేడుకలు గుంటూరు నగరంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి అడ్వాన్స్ టెక్నాలజీని పరిచయం చేసిన వ్యక్తి ప్రధాని రాజీవ్ గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ మరియు గుజరాత్ రాష్ట్ర ఇంచార్జ్ ఉషారాణి,ఏపీసి సి ప్రధాన కార్యదర్శి గడ్డం పాల్ విజయ్ కుమార్, గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బిళ్ళ సునీల్,మాజీ జడ్పీ చైర్పర్సన్ కూచిపూడి విజయమ్మ ,పొన్నూరు కోఆర్డినేటర్ గాంధీ, నాగేశ్వరరావు,జొన్నలగడ్డ వెంకట్ రెడ్డి,తుళ్లూరు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకాని నాగేశ్వరరావు,తుళ్లూరు మండల అధ్యక్షులు అడిషనల్ శ్రీనివాసరావు, షేక్ కరీం,తిరుమల రావు, షేక్ ఖాదర్ వలీ,కొండయ్య షేక్ బాషా,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళులర్పించడం జరిగింది.




## శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు



**పెదకాకాని మేజర్ న్యూస్:** పెదకాకాని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం 24వ, రోజు వ్యాసర విజ్ఞాన తరగతులలో స్టోరీ రీడింగ్, స్టోరీ టెల్లింగ్, యోగ, పుస్తక ప్రదర్శన, ఇండోర్ గేమ్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సుబ్బ రత్తమ్మ సమ్మర్ క్యాంప్‌ను ఆకాశవీకంగా తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించి సమ్మర్ క్యాంపు నిర్వహణ గురించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**పెదకాకాని మేజర్ న్యూస్ :-** భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాజీవ్ గాంధీ 34వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం పెదకాకాని సెంటర్లో ఆధ్వర్యంలో బుధవారం రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీనేనని అన్నారు. దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జొన్నల వెంకటరెడ్డి,పొన్నూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గాదె నాగేశ్వం రావు, మాణిక్యారావు, ఇల్లా కిషోర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమజ్జయంతి సందర్బంగా శ్రీ ఆంజనేయ భక్తి గీతం విడుదల

**- రచయిత పచ్చిపులుసు సూర్యనారాయణ**



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** పెదకాకాని వై జంక్షన్ వద్ద గల శ్రీ అభయ హస్త ఆంజనేయస్వామి వారి ఆలయంలో హనుమజ్జయంతి సందర్భంగా గుంటూరు అనీలా క్రియేషన్స్ వారు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డ్ గ్రహీత సాహితీప్రియ పచ్చిపు లుసు సూర్యనారాయణ రచించిన అంజనీసుత శ్రీ ఆంజనేయ భక్తి గీతమును ఆలయ కమిటి సమక్షంలో కమిటీ అధ్యక్షులు ఇండ్ల లక్ష్మయ్య యూ ట్యూబ్ ద్వారా బుధవారం విడుదల చేశారు. ఈ సభకు అధ్యక్షులు గా వ్యవహరించిన ఆలయ ప్రధాన అర్చకులు గూడూరు శాస్త్రి మాట్లా డుతూ చాలా భక్తి భావంతో రాసి భక్తులకు అందించిన రచయితను అభినందించారు. ఇంకా ఎన్నో భక్తి గీతాలను వ్రాయాలని ఆకాంక్షిం చారు. రచయిత సాహితీప్రియ పచ్చిపులుసు సూర్యనారాయణ మాట్లా డుతూ మధ్యప్రదేశ్ ఉజ్జయిని మహా కాళేశ్వరునికి చేసిన ఆంజ యనేయ స్వామీ అలంకారానికి పరవశించి రాసిన పాటను హనుమజ్జయంతి సందర్భం గా విడుదల చేయటం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. కార్యదర్శి అంజిరెడ్డి, కోశాధికారి రమేశ్, శ్రీనివాసులు మొదలగు కమిటీ సభ్యులు ప్రసంగించారు. ఈ పాటకు అద్భుతమైన సంగీతం అందించి అంతే అద్భుతం గా గానం చేసిన రసూల్ బాబు కి సభాముఖంగా అనీలా క్రియేషన్స్ వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పాటను youtube @aneelacreationsguntur తెలియజేశారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** మండలంలోని గంగల కుంట గ్రామంలో ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి పులిమెల రూబెన్ నేతృత్వం లో ఎల్ వి ప్రసాద్ కంటి హాస్పిటల్ హైదరాబాద్ వారి సాంకేతిక సహాకారంతో బత్తుల మల్లేష్ ఆధ్వర్యంలో కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 100 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా 35మంది కండ్లలో శుక్లములు ఉన్నట్లుగా నిర్ధారించారు. వారికి వారి వారి సమయా నుకూలతను బట్టి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ ప్రజాహిత కార్యక్రమానికి గంగలకుంట గ్రామ పెద్ద తంగిరాల అనంత రామిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గంగలకుంట గ్రామ పెద్ద వరికెపుడిశెల సాధన సమితి ప్రధాన కార్యదర్శి తంగిరాల అనంత రామిరెడ్డి మరియు గ్రామస్థులకు అమద్మి పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి పులిమెల రూబెన్ హృదపూర్వక అభినందనలు తెలియజేశారు.

**వైయస్ఆర్సీపీ రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీగా**

## పాలూరి రాజశేఖర్ రెడ్డి నియామకం



**నకరికల్లు మేజర్ న్యూస్** నకరికల్లు గ్రామానికి చెందిన పాలూరి రాజశేఖర్ రెడ్డికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సోషల్ మీడియా విభాగం జాయింట్ సెక్రెటరీగా నియమించటం జరిగిందని పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఆదేశాల వచ్చినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాలూరి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో ఎన్ని కష్టాలు ఎదురైనా, ఎంత ఇబ్బంది పెట్టినా, ఎన్ని కేసులు పెట్టిన, ఎంతగా అవమానించిన, నమ్మిన సిద్ధాంతం వైపే, నమ్ముకున్ననాయకుడితోనే ఉంటానని ఆయన అన్నారు నా మీద నమ్మకంతో నా మీద అభిమానంతో నేను పడిన కష్టానికి వైయస్సార్సీపీ రాష్ట్ర సోషల్ మీడియా విభాగానికి జాయింట్ సెక్రెటరీగా నన్ను నియమించడం అనేది నాకు ఇచ్చిన గౌరవం అని కష్టపడే ప్రతీ కార్యకర్తను పార్టీ గౌరవిస్తుంది అనేదానికి ఇదొక ఉదాహరణగా చెప్పొచ్చు. నాకు ఈ గౌరవాన్ని,బాధ్యతను అప్పగించిన పార్టీ అధ్యక్షులు గౌరవ వైయస్ జగన్మోహన్ రెడ్డికి పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి, సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త యువ నాయకులు డా: సుధీర్ భార్గవ్ రెడ్డి గజ్జలకి మండల కన్వీనర్ భవనం రాఘవ రెడ్డి కి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పదాల శివారెడ్డి కి రాష్ట్ర వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ అంజిరెడ్డి దొడ్డ . మరియు నా జర్నీలో నాకు అండగా ఉండి నన్ను ప్రోత్సహించిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు ఆయన అన్నారు.

2029 రాష్ట్రంలో మరల వైఎస్ఆర్సిపి జెండా ఎగర ఏయటానికి మా వంతు ఏ త్యాగనికైనా సిద్ధంగా ఉన్నామని అలాగే సత్తెనపల్లి లో మా యువ నాయకుడు డా.గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డిని అసెంబ్లీ లో చూడాలన్నదే మా కోరిక మా ఆశయం అని ఆయన తెలిపారు. అదేవిధంగా నకరికల్లు గ్రామానికి చెందిన పాలూరి రాజశేఖర్ రెడ్డికి రాష్ట్ర పదవి రావడం పట్ల నకరికల్లులో పలువురు వైఎస్ఆర్ సీపీ నాయకులు హర్ష వ్యక్తం చేశారు.

# కార్యకర్తల బాధ్యత నాది

## పార్టీ కోసం కష్టపడిన వారి ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటాం

తాడేపల్లి మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం అని, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల బాధ్యత తాను తీసుకుంటానని, ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్న మంత్రి నారా లోకేష్.. తన నియోజకవర్గ పర్యటనలో ముందుగా కార్యకర్తల సమావేశమై వారి సమస్యలను నేరుగా తెలుసు కుని పరిష్కరిస్తున్నారు. ఇకపై ఉండవల్లి నివాసంలో కార్య కర్తలను నేరుగా కలుసుకుని వారికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ గూండాల చేతిలో హత్యకు గురైన పల్నాడు జిల్లా రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



**కార్యకర్తే అధినేత హామీని నిలబెట్టుకుంటున్న మంత్రి లోకేష్**

అలవాల గ్రామానికి చెందిన వెన్నా బాలకోటిరెడ్డి నాలుగు దశాబ్దాలుగా పార్టీ పటిష్టత, ప్రజా సంక్షేమ కోసం పనిచేశారు. దీనిని ఓర్వలేని వైసీపీ గూండాలు అప్పటి వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండతో ఇంట్లో నిద్రిస్తున్న వెన్నా బాలకోటిరెడ్డిని తుపాకీతో కాల్చి చంపారు. హత్యకు ఆరు నెలల ముందు కత్తులతో దాడికి యత్నించగా ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. రక్షణ కోసం పోలీసులకు పలుమార్లు ఫిర్యాదుచేసినప్పటికీ పట్టించుకోలేదు. నష్టపోయిన కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా నిలుస్తున్నారు.

**హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలి.**

వంగత వెన్నా బాలకోటిరెడ్డి సతీమణి వెన్నా నాగేంద్రమ్మ,బాలకోటిరెడ్డి సోదరుని కుమారులు వెన్నా నరసింహారెడ్డి, వెన్నా రామకృష్ణారెడ్డిలను కలుసుకున్న మంత్రి లోకేష్.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. ఆర్థికంగా చాలా నష్ట పోయామని, ఉపాధి హామీ, గృహనిర్మాణం బిల్లులు పెండింగ్ లో ఉండటంతో పాటు తాము నివసిస్తున్న ఇల్లు తాకట్టులో ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

**బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని భరోసా.**

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పెండింగ్ బిల్లులను చెల్లించడంతో పాటు పార్టీ పరంగా ఇంటిని తాకట్టు నుంచి విడిపిస్తానని హామీ ఇచ్చారు. హత్య కేసు నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. వైసీపీ దాష్టీకాలకు ఎదురొడ్డి నిలిచిన అంజిరెడ్డి తాత, మంజులారెడ్డి, తోట చంద్రయ్యలే మనకు స్ఫూర్తి అని.. ఇంటికి పెద్దకొడుకులా బాధ్యత తీసుకుంటానని వారికి ధైర్యం చెప్పారు. తమకు మంత్రి లోకేష్ అండగా నిలబడటం పట్ల బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# అధైర్యపడకండి.. అండగా ఉంటాం..

## - జూలకంటి బ్రహ్మానంద రెడ్డి

**మాచర్ల, మేజర్ న్యూస్:-**

ఇటీవల వెల్దుర్తి మండలం, ఉప్పల పాడు హైవే పై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన శిరిగిరి పాడుకు చెందిన తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు కుక్కమూడి సూరిబాబు, నాగరాజు, రాజులను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం పరామర్శించారు. నరసరావుపేటలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న వారిని, ఎమ్మెల్యే జూలకంటి కలిసి ధైర్యం చెప్పారు. హాస్పటల్లో అందుతున్న చికిత్స వివరాలను వైద్యుల్ని అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడకండి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట వెల్దుర్తి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# కోటి మంది సభ్యత్వాలు ఉన్న ఏకైక ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం

- ఎన్ని ఇబ్బందులొచ్చినా కార్యకర్తలను కాపాడుకుంటాం
- కొన్ని అరాచక శక్తులు జిల్లాలో టీడీపీ కుటుంబాలను తరిమికొట్టారు
- పల్నాడులో తోట చంద్రయ్యను అతి దారుణంగా చంపారు
- చంద్రయ్య కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగంతో అండగా ఉంటాం
- సంక్షేమం, అభివృద్ధి టీడీపీకి రెండు కళ్లు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, కోటి మంది సభ్యత్వాలు ఉన్న ఏకైక ప్రాంతీయ పార్టీ కూడా తెలుగుదేశమేనని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో బుధవారం జరిగిన జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి భావోద్వేగంగా మాట్లాడారు. టీడీపీ తన 43 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొని నిలబడిందని గుర్తు చేశారు. తోట చంద్రయ్యను వైసీపీ రౌడీ మూకలు దారుణంగా చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం ప్రాణాలర్పించిన చంద్రయ్య కుటుంబాన్ని ప్రభుత్వ ఉద్యోగంతో ఆదుకున్నామని మంత్రి తెలిపారు. పల్నాడు ప్రాంతంలోని వేలాది టీడీపీ కుటుంబాలను నాటి వైసీపీ రౌడీలు గ్రామాల నుంచి తరిమి కొట్టారని గుర్తు చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పల్నాడులోని వైసీపీ బాధిత కుటుంబాలను మరలా స్వగ్రామాలకు తీసుకొచ్చి, వారికి ఆర్థిక సహాయం చేశామని వివరించారు. కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా ఉంటుందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగుతుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. 1983లో పార్టీ పెట్టిన తరువాత కేవలం 9 నెలల కాలంలోనే అధికారం చేపట్టి, రికార్డు సృష్టించిన ఘనత తెలుగుదేశం పార్టీకి చెందుతుందని చెప్పారు. అదే విధంగా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో 2024లో కూటమి ప్రభుత్వం అంతే మెజారిటీతో అధికారం చేపట్టిందన్నారు. రెండు రూపాయిలకు కిలో బియ్యం, మహిళలకు సమాన ఆస్తి హక్కు వంటి ఎన్నో విప్లవాత్మక చట్టాలు తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం వ్యవస్థాపకులు, స్వర్గీయ ఎన్టీఆర్ దే అన్నారు. కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు





నాయుడు అనేక పథకాలను చేపడుతున్నారని మంత్రి గొట్టిపాటి వివరించారు. గోదావరి జలాలను పట్టిసీమ ద్వారా కృష్ణా జిల్లా తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదే అన్నారు. అదే విధంగా కార్యకర్తల కుటుంబాల గురించి కూడా వ్యక్తిగతంగా ఆలోచించి రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నారని తెలిపారు. మహానాడు అంటేనే కార్యకర్తల పండుగ అని చెప్పిన మంత్రి గొట్టిపాటి, తెలుగుదేశం పార్టీ ఇబ్బందుల్లో ఉన్న సమయాల్లో, వైసీపీ నేతల ఘాతకాలకు ఎదురొడ్డి, పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చారని కార్యకర్తలను ప్రశంసించారు. కార్యక్రమంలో నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, పల్నాడు జిల్లా ఎమ్మెల్యేలు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, జూలకంటి బ్రహ్మారెడ్డి, ప్రతిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మీనారాయణ, యరపతినేని శ్రీనివాసరావు, భాష్యం ప్రవీణ్, పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ తో పాటు అధిక సంఖ్యలో పార్టీ నేతలు, ఆడపడుచులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీ మహంకాళి మహోత్సవాలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**

దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారి పునః ప్రతిష్ట మహోత్సవాలు బుధవారంతో ముగిశాయి .మహోత్సవాల్లో భాగంగా అమ్మవారిని ఉదయం 10 గంటలకు మేళతాళాలు, వేషధారణ నడుమ చిలు వూరు గ్రామంలో బుధవారం గ్రామోత్సవం నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి కంఠం రాజు కొండూరు, మంచికలపూడి గ్రామాల్లో గ్రామోత్సవం నిర్వహించారు .మహిళలు భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి కె. సునీల్ కుమార్ ,ఫౌండర్ ట్రస్ట్ దేవ భక్తుని రంగప్రసాద్ ,అర్చకులు సుబ్రమణ్య శర్మ ,మణిశర్మ తారకనాథ్, చైతన్యకృష్ణ ,భక్తులు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## బాల్యవివాహాల నిరోధంపై చేబ్రోలు అవగాహన

**చేబ్రోలు , మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు కార్మిక ఫోక్సు నిరోధంపై మండల స్థాయి అవగాహన. బుధవారం చేబ్రోలు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో బాల్యవివాహాలు, బాల కార్మికులు, ఫోక్సో నిరోధంపై మండల స్థాయిలో అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ ఉమాదేవి తెలిపారు. సి ఆర్ ఏ ఎఫ్ ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్రాఫ్ జిల్లా సమన్వయకర్త కోలా సుకుమార్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధానికి జీవో నెంబర్ 31 ని కఠినంగా అమలు పరచాలని అన్నారు . పాల్యవివాహాల చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే వారికి రెండు సంవత్సరములు జైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. బాధితులకు నష్టపరిహారం అందించే విషయంలో స్వచ్ఛంద సంస్థలు కోర్టులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు . బాల కార్మికులు మరియు బాలికలపై లైంగిక వేధింపులు గురించి ఫోక్సు చట్టం గురించి కార్యక్రమంలో అవగాహన కల్పించారు. అన్ని గ్రామాల్లో సిఎంపిఓ కమ్యూనిటీలు ఉన్నాయని అవి సక్రమంగా పనిచేయాలని సూచించారు. బాల్య వివాహాలకు సహకరించిన పాస్టర్లు పూజారులు వివాహ కార్యక్రమానికి వెళ్లిన బంధువులు ఫోటోలు తీసిన వారికి షామియా నాలుగు ఇచ్చిన వారికి చట్టప్రకారం శిక్షార్హులని అన్నారు. 14 సంవత్సరాల వయసు నుండి 18 సంవత్సరాల వయసులోపు పిల్లలు ప్రమాదకరమైన పనులలో ఉండకూడదని అలా తివారిని పనిలో పెట్టుకున్న వారిపై కార్మిక శాఖ అధికారులు పోలీసు అధికారులు చట్టపరమైన చర్యలు చేపడతారని తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు , చేబ్రోలు పిహెచ్‌సి వైద్యాధికారులు మహిళ పోలీసులు పంచాయతీ కార్యదర్శులు క్రాఫ్ట్ సి ఎస్ డబ్ల్యూ ఓ అరుణ కుమారి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.




## పాతగుంటూరు సీఐ బాధ్యతల స్వీకరణ

**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** పాతగుంటూరు సీఐగా కె. వెంకట ప్రసాద్ మంగళవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా విధులు నిర్వర్తించిన వై వి సోమయ్య వీఆర్ కు వెళ్లారు. పల్నాడు జిల్లా సైబర్ క్రైం ఇన్చార్జీగా విధులు నిర్వర్తిస్తున్న వెంకటప్రసాద్ ను పాతగుంటూరు సీఐగా నియమిస్తూ ఎస్పీ సతీష్ కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా వెంకటప్ర సాద్ మాట్లాడుతూ ప్రజల శాంతి భద్రతలకు ఆటంకం కలిగించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.



# ఓటర్ల జాబితాలు పక్కాగా మెరుగుపరచాలి

- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ వెల్లడి
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఎన్నికల సంఘం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితాలు రూపొందించటాన్ని మరింతగా మెరుగుపర్చాలన్న ఉద్దేశ్యంతో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారులు ప్రతి నెల సమావేశం నిర్వహించి సలహాలు, సూచనలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ శంకరన్ హాల్ లో జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి , ఆర్డిఓ కే. శ్రీనివాస రావు తో కలసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి డా. తాతా సేవాకుమార్, భారతీయ జనతా పార్టీ నుంచి వై.వి. సుబ్బారావు , ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుంచి బిళ్లా సునీల్ కుమార్, తెలుగు దేశం పార్టీ నుంచి ఓంకార్ , జనసేన పార్టీ నుంచి సీహెచ్ త్రినాధ్ రావు , సిపిఐ ( మార్క్సిస్ట్ ) పార్టీ నుండి వై. కృష్ణ కాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి నెల రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించటం జరుగుతుందన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీలు తెలిపిన అంశాలు, సూచనలు, సలహాలను జిల్లా స్థాయిలో పరిష్కరించే వాటిని వెంటనే పరిష్కరించటం జరుగుతుందని, రాష్ట్ర స్థాయిలోను, పాలసీలకు సంబంధించిన అంశాలు, సలహాలపై చర్యల కోసం ఎన్నికల సంఘానికి పంపించటం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు గుంటూరు తూర్పు , పశ్చిమ నియోజకవర్గాలలోని బిఎల్ఓ ల జాబితా అందించాలని కోరారు. అలాగే ఎన్నికల్లో దొంగ ఓట్లు వేసిన వారిపై పోలీస్ స్టేషన్లలో కేసులు ఫైల్ చేయడం జరిగిందని, ఇంతవరకు చర్యలు తీసుకోలేదని , దీని విషయమై ప్రస్తుత పరిస్థితి తెలియజేయాలని కోరారు. రానున్న మున్సిపల్ ఎన్నికల లోపు ఓటరు కార్డు ఆధార్ కార్డుకు అనుసంధానం చేయించాలని కోరారు. పోలింగ్ బూత్ లు పెంచడానికి చర్యలు తీసుకోవాలని , నియోజకవర్గ స్థాయిలోనే కాకుండా మండల స్థాయిలో కూడా అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని కోరారు. అలాగే బీఎల్వోలు క్లైమ్స్ వెరిఫికేషన్ కు వెళ్లేటప్పుడు బీఎల్ఏ లను కూడా తీసుకువెళ్ళేలా చూడాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలిపిన పలు అంశాలపై జిల్లా ఇన్ చార్జి కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ మాట్లాడుతూ ఓటరు కార్డు ఆధార్ కార్డుకు అనుసంధానం అంశంపై ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఓటరు జాబితాలో చనిపోయిన వారి ఓట్లు, డబల్ ఎంట్రీ ఓట్లు , రాష్ట్రం దాటిపోయిన వారి ఓట్లు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బీఎల్వోలు తొలగింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. బీఎల్వోల జాబితాను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించాలన్నారు. 2026 జనవరి 5 న ఓటరు జాబితా రూపొందించడం జరుగుతుందని , దాని ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు , మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్లు పెంచడానికి బిల్డింగ్స్ గుర్తించి ప్రతిపాదనలు అందిస్తే ఎన్నికల సంఘానికి పంపుతామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశంలో తెలిపిన అన్ని అంశాలను మినిట్స్ రూపంలో నమోదు చేసి వాటికి సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. గత సమావేశం మినిట్స్ ను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరిగింది. సమావేశంలో ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీ కుమారి, డీఆర్డిఏ పీడీ టీ.వి.విజయలక్ష్మీ , ఏఈఆర్ఓలు గుంటూరు తూర్పు, పశ్చిమ , జీయంసీ డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాస రావు , సిహెచ్ శ్రీనివాస రావు , ప్రత్తిపాడు , తెనాలి , మంగళగిరి , పొన్నూరు తహశీల్దార్లు జి. కరుణ కుమార్, గోపాల కృష్ణా, దినేష్ రాఘవేంద్ర , జియా ఉల్ హక్ , ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి పాల్గొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) — బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు — గుంటూరు జిల్లా ఇన్‌చార్జి — సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) — స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు — సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి — సెల్ : 9030880455
జి.హిరన్మాయి (కన్నల్) — నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి, జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి — దాచేపల్లి రిపోర్టర్ — సెల్ : 9963343327
శేషగిరి రాజు — మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి — సెల్ : 8341408201
వై.ఏసుబాబు — గురజాల ఆర్సీ ఇన్‌చార్జి — సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు — సత్తెనపల్లి రిపోర్టర్ — సెల్ : 9866246951
చెవుల రంగారావు — మెడికల్ రిపోర్టర్, గుంటూరు — సెల్ : 9490544635
యం.కృష్ణ — మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి — సెల్ : 9393309149
వి.రవికుమార్ — తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి — సెల్ : 99083 38200
డి. చైతన్య — వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి — సెల్ : 9381968453
ఎస్.కె.రఫీ — చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి — సెల్ : 99493352147
జి.ఏలియా — ముప్పాళ్ళ రిపోర్టర్ — సెల్ : 9392231959
బి.సాంబశివరావు — రాజుపాలెం రిపోర్టర్ — సెల్ : 9949382676
రమేష్ — దుగ్గిరాల రిపోర్టర్ — సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు — పెదకాకాని రిపోర్టర్ — సెల్ : 9948175840
కె.నాగరాజు — రిపోర్టర్, గుంటూరు — సెల్ : 7799881000
డి.రమేష్ — ఈపూరు రిపోర్టర్ — సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ — నూజెండ్ల రిపోర్టర్ — సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ — శావల్యాపురం రిపోర్టర్ — సెల్ : 7989434737
అక్కిరెడ్డి — నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ — సెల్ : 9849134987
లక్ష్మీనారాయణ — రెంటచింతల రిపోర్టర్ — సెల్ : 800079075
వి.వెంకటరెడ్డి — బొల్లాపల్లి రిపోర్టర్ — సెల్ : 80191 99991
పి.వెంకటేశ్వర్లు — దుర్గి రిపోర్టర్ — సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ — వెల్దుర్తి రిపోర్టర్ — సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ — గుంటూరు రిపోర్టర్ — సెల్ : 9440822538
షేక్ నాగూర్ — నకరికల్లు రిపోర్టర్ — సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు — మాచవరం రిపోర్టర్ — సెల్ : 6303775169
సి.హెచ్.ప్రసాద్ — గుంటూరు సిటి రిపోర్టర్ — సెల్ : 8125309319
పి.ఆనంద్ — వినుకొండ రూరల్ రిపోర్టర్ — సెల్ : 8125125239
జి.బాలాజీ — తాడికొండ రిపోర్టర్ — సెల్ : 9603424824
రమేష్ — నరసరావుపేట రూరల్ రిపోర్టర్ — సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు — గుంటూరు రిపోర్టర్ — సెల్ : 7396234032
డి.మల్లికార్జునరావు — యడ్లపాడు రిపోర్టర్ — సెల్ : 8309237441
"నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.